నక్షత్ర
DIGITAL EDITION
నక్షత్ర
అక్షరాలా వెలుగు
17-9-2023,ఆదివారం

# రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం

## నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి




కురవి తెలంగాణ రైతాంగ సాయుధ వీరోచిత పోరాట స్ఫూర్తితో నేటి తెలంగాణలో ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాటాలు కొనసాగిద్దామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75 వ వార్షికోత్సవాల సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి అరుణ పతాకాన్ని ఎగురవేశారు.సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భూస్వామ్య, పెత్తందారీ వర్గాల ఆగడాలను, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ,భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో కొనసాగిన రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మందికి పైగా అమరులై ,వేలాది గ్రామాలను విముక్తం చేసి, 10 లక్షల ఎకరాల భూమిని పంచి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి తెలంగాణ ప్రాంతాన్ని భారత్ లో విలీనం గావించడానికి తోడ్పడ్డది ముమ్మాటికీ నాటి సాయుధ పోరాటమేనని, చరిత్రను వక్రీకరించడానికి మతోన్మాద శక్తులు మతం రంగు పులిమి హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. **2వపేజిలో**

# బాలల పరిరక్షణ పై అవగాహన కల్పించాలి



కురవి బాలల పరిరక్షణ కమిటీలు గ్రామస్థాయిలో ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా గ్రామాలలో అవగాహన కల్పించాలని డోర్నకల్ సిడిపిఓ ఎల్లమ్మ అన్నారు.జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కురవి ఎంపీడీవో కార్యాలయంలో మండల బాలల పరిరక్షణ కమిటీని సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ , గ్రామస్థాయి కమిటీలలో మరియు మండల స్థాయి కమిటీలలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు అందరూ ప్రణాళికబద్ధంగా అవగాహన కల్పించి,బాలల స్నేహపూర్వక గ్రామంగా మార్చాలని తెలియజేశారు. **2వపేజిలో**

# అభివృద్ధి ప్రదాతకు అండగా..ఉంటాం

కురవి:మండలంలోరాజోలు గ్రామంలోని ఎస్ సి కాలనీ వాసులు, యాదవ కులస్థులు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట లాలయ్య ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసారు.రాబోయే ఎన్నికల్లో అండగా వెన్నంటి ఉండి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేరెడ్యానాయక్ గెలిపించుకుంటామని సర్పంచ్ షేక్ మస్తాన్, సీనియర్ నాయకులు అంబటి విష్ణు లు అన్నారు. ఈకార్యక్రమంలో



వర్ధన్,రాజగొల్లసత్యన్నాయణ,పాశంవెంకన్న,బస్వవెంకన్నగుంటుక.యాదగిరి,యాదవ సంగం నాయకులు పోతుల.రాంమూర్తి,పోతుల.దిలీప్,పెద్ద గొల్ల మేకల. క్రిష్ణ,చెవుల.వెంకన్న పడాల.మల్లయ్య, ఎద్దుబాలయ్య,మేకలరామన్న,కుర్రిఐలయ్య, మరియు దళిత నాయకులు నల్ల ఉపేందర్,బొడ్డుఉపేందర్,బొడ్డుకృష్ణమూర్తి,బూర్గులవెంకటేష్, బొడ్డు చిరంజీవి,నల్లవిజయ, తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీలకు అండ... కేసీఆర్



కురవి:మైనార్టీలకు కేసీఆర్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలిస్తు.. ఉందని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.సీరోలు మండలంలోని కొత్తూరు సి గ్రామానికి చెందిన బషిరున్నిసా బేగం,చింతపల్లి గ్రామానికి చెందిన యాకుబ్ పాషా లకు మైనార్టీ బంధు పథకం కింద మంజూరీ అయిన లక్ష రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందించారు. గత ప్రభుత్వాలు మైనార్టీలను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయి.. అని అన్నారు.ముస్లిం మైనారిటీలకు రంజాన్ పండుగ సందర్భంగా బట్టలు,పండుగ సామాగ్రి పంపిణీ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, కొత్తూరు( సి) గ్రామ సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి,యాకుబ్ తదితరులు పాల్గొన్నారు

# రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం




తెలంగాణ ప్రాంతంలో ఏ గ్రామాన్ని కదిలించిన నాటి దొరల దాష్టికాలను, రజాకార్ల హింసను కథలుగా చెప్తారని ఆనాటి స్మృతులు మరవకముందే చరిత్రకు మసిపూసి మారేడు కాయలు చేసే బిజెపి మతోన్మాద శక్తులను  ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు పోగుల శ్రీనివాస్ గౌడ్ బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న దూది కట్ల సారయ్య, బుడమ వెంకన్న, బూర్గుల కృష్ణ, పోలేపాక వెంకన్న, కురాకుల వీరన్న, గట్టయ్య ,ఏసు, నక్క ఉమా ,అచ్చమ్మ, తురక ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు చింతపల్లి విద్యార్థులు

కురవి :పాఠశాల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో డోర్నకల్ లో 13 వ తేదీన జరిగిన డోర్నకల్ జోన్ స్థాయిఖో ఖో పోటీలలో స్థానిక చింతపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుండి 11 మంది విద్యార్థులు ప్రతిభ కనపరచడంతో జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు చింతపల్లి విద్యార్థులు అర్హత సాధించారు.  ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు  ఇస్లావత్ లచ్చిరాం నాయక్  అధ్యక్షత న ఏర్పాటు చేసిన సమావేశంలో  కురవి మండల వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య  ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. ఎంతో మంది క్రీడలతో ఉద్యోగాలు సంపాదించారని.. చెప్పారు స్వతహాగా నేను కూడా క్రీడకారుడిని కాబట్టి మీ అందరికి నా స్వంత ఖర్చులతో బాస్కెట్ బెల్ కిట్ ని అందిస్తున్నాను కావున అందరూ ఉపయోగించుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలని కొరారు. జోన్ స్థాయిలో రాణించి ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు  కమల్ కిషోర్ ను పోటీలకు ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను ఆయన అభినందించారు.క్రీడల్లో ఎంపికైన విద్యార్థుల వివరాలు అండర్ 14 జిల్లా స్థాయి బాలురు జట్టుకు  విక్రమ్, అజయ్, బాలికల జట్టుకు దిరావత్ మమత , దిరావత్ దీపికా, తేజావత్ దీప్తిక .అండర్ 17 జిల్లా స్థాయి బాలుర జట్టుకి తారావత్ అరవింద్, గోపి రఘునందన్ , భూక్య గణేష్ , బూర్గుల దినేష్, బాలికల జట్టుకి వంకుడొత్ మహేశ్వరి, గడ్డం పూజిత, ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మీర్ అలీ అసగర్ , షేక్ సలీం, అనిత, అనేపురం రాధిక లు పాల్గొన్నారు.






## బాలల పరిరక్షణ పై అవగాహన కల్పించాలి



బాల్యవివాహాలు, భ్రూణ హత్యలు అక్రమ దత్తతలు, పిల్లల భిక్షాటన మండలంలో అధికంగా ఉన్నాయని వాటిని నిర్మూలించుటలో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించి,ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, బాలల హక్కులను కాపాడుటలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని ఆమె తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రతాప్ రెడ్డి, బిఆర్ఎస్, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతురవి నాయక్,సూపర్వైజర్ రమణమ్మ, కౌన్సిలర్ రమేష్,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ కందునూరీ వెంకటేష్, ప్రభు, సాయి చంద్, ఉపేందర్,కైలాస్ సత్యర్ధి స్వచ్ఛంద సంస్థ మరియు యువజన సంఘాల ప్రతినిధులు మరియు ఆశావర్కర్లు, ఏ ఎన్ ఎమ్ లు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరయ్యారు.

## అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం




కురవి :మండలం సూధనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ ప్రధా నోపాధ్యాయులు (తెలుగు పండిట్ )చిన్నం ప్రదీప్ కుమార్  అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవరాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరను కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉంది. 1987లో మాంట్రియాల్ ప్రోటోకాల్ లో సెప్టెంబర్ 16వ తారీఖును అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించారు. 1994 లో ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ సెప్టెంబర్ 16ను అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినంగా ప్రకటించింది  అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాతారావు,ఎండీ. అంజద్  పాషా,అశ్మత్ పాషా, సురేష్ మరియు  విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏకశిలా ఏంజెల్స్ లో ముందస్తు వినయక చవితి వేడుకలు



మహబూబాబాద్:
ఏకశిలా ఏంజెల్స్ పాఠశాలలో అంగరంగ వైభవంగా ముందస్తు వినయక చవితి వేడుకలను .భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని, విద్యార్థులు రేగడి మట్టి తెచ్చి చక్కనైన గణపతి విగ్రహాలను చేసి అందరిని ఆకట్టుకోవడం జరిగింది .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి వినాయక చవితి గొప్పతనాన్ని వివరిస్తూ వినాయక చవితి, భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారని తెలిపారు.ప్లాస్ట్ ఆఫ్ ప్యారీస్ తో చేసిన విగ్రహాల వల్ల జల చరాల ప్రాణాలకు ముప్పు వాటిల్లడమే కాకుండా నీటి కాలుష్యం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. మట్టి విగ్రహాలను ఉపయోగించి పర్యావరణ నివారించవచ్చని అన్నారు .ఈ కార్యక్రమంలో ఇన్చార్జిలు మయూరి, ఐస్లీన్, మిని ీు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు





